17వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 14 మార్చి 2024 : పేజీలు 9

## వెంగళరావునగర్ కార్పొరేటర్

# దేదీప్యపై మహిళల దాడి

- దాడిని ఖండించిన ఎమ్మెల్యే మాగంటి
- దేదీప్యను పరామర్శించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ దీదీప్య విజయ్‌పై కొందరు మహిళలు దాడి చేసిన సంఘటనను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్రంగా ఖండించారు. దేదీప్యపై దాడి జరిగిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే మాగంటి, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు మన్నె కవిత, వనం సంగీత తదితరులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా కార్పొరేటర్‌పై దాడిచేయడం హేయమైన చర్య అన్నారు. మహిళలు రోడ్లమీద తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని వాపోయారు. ఇలాంటి వారిపైన సీఎం రే వంత్‌రెడ్డి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఇటువంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరి, మా పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పుకునే నవీన్ యాదవ్ రాబోయే ఎన్నికల్లో పోటీచేసి గెలిచి చూపించాలన్నారు. కార్పొరేటర్ దేదీప్య విజయ్ మాట్లాడుతూ నవీన్‌యాదవ్‌కి సంబంధించిన ప్లెక్సీలు స్కూళ్ల వద్ద, రోడ్లపైన పెట్టడంతో గతంలో తాను డీఆర్ఎఫ్ సిబ్బందికి పిర్యాదు చేశానని, అది దృష్టిలో పెట్టుకుని కొందరు మహిళలతో పథకం ప్రకారం తనపై దాడి చేయించాడని ఆరోపించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# చెరువుల సంస్కరణే లక్ష్యం



## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఏండ్ల తరబడిగా మురుగునీటి నిల్వకు కేంద్రంగా మారిన చెరువులు శుద్ధ జలాలతో కొత్త అందాలను సంతరించుకోనున్నాయని, చెరువుల సంస్కరణే లక్ష్యంగా ఎక్కడికక్కడ మురుగునీటిని శుద్ధిచేసిన తర్వాతే స్వచ్ఛమైన జలాలు చెరువుల్లోకి చేరేలా గత ప్రభుత్వం ఎస్.టి.పిల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపేర్కొన్నారు. బుధవారం ఫతేనగర్, బాలాజీ నగర్ రెయిన్బో విస్తా, ములఖత్వ చెరువు వద్ద ఎస్.టి.పి ప్లాంట్లను కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ మహానగరం ప్రజల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ ఎస్.టి.పి ప్లాంట్ల నిర్మాణం కొరకు కూకట్పల్లి నియోజ కవర్గంలో దాదావు 400 కోట్లు నిధులు కేటాయించి అన్ని చెరువులు వద్ద ప్లాంట్ల నిర్మాణానికి మాజీ మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన

మిగతా 2లో

## స్టాండింగ్ కమిటీలో

# 16 అంశాలకు ఆమోదం

## జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సమావేశం బుధవారం మేయర్ గద్వాల్విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మొత్తం స్టాండింగ్ కమిటీ లో మొత్తం 17 అంశాలలో 16 అంశాల కు కమిటీ ఆమోదం తెలిపినట్లు మేయర్ తెలిపారు. 16 అంశాలలో 2 టేబుల్ అంశాలు ఆమోదం తెలిపినట్లు మేయర్ వివరించారు.

**స్టాండింగ్ కమిటీఅంశాలు** : 1. జిహెచ్ఎంసి లో అవుట్సోర్సింగ్, రెగ్యులర్ సిబ్బంది హాజరు పరిశీలనకొరకు మొబైల్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) బయోమెట్రిక్ అటెండెన్స్ మేనేజ్మెంట్( ) సిస్టమ్ ను అమలు చేయడానికి, ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ఆహ్వానించడానికి ఆమోదం.2. అర్ సి పురం రాయ సముద్రం ట్యాంక్ మిషన్ కాకతీయ లో కవర్ గానీ ఇంటెక్-1 నుండి ఇంటెక్-2 వరకుడ్రైనేజీ మళ్లింపు పని కోసం ్రా పనులను చేపట్టు కోసం2,52,30,000/-కు పరిపాలన మంజూరితో టెండర్ పిలవడానికి కమిటీ ఆమోదం. 3. రూ. 5/- లకు అన్నపూర్ణ భోజన పథకానికి సంబంధించి ప్రస్తుత ఏజెన్సీ /. హరేకృష్ణ మూవ్మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్తో ఒప్పందం పూర్తి అయినందున మరో రెండు సంవత్సరాలు పొడగింపుకు ఎం.ఓ.యు చేసుకొనుటకు, కమిటీఆమోదం.4. తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వు ననుసరించి ఉద్యోగులకు 01.01.2022 నుండి మంజూరు చేసిన 2.73%, (20.02% నుండి

మిగతా 2లో

# రజకుల అభ్యున్నతికి కృషి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : రజకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, రజక సోదరుల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ రజక సంఘం సభ్యులు రజక సంఘం నాయకులు సింగారం మల్లేష్ అధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రజక సోదరుల సౌకర్యార్థం మోడర్న్ దోభి ఘాట్, రజక భవన్ ను నిర్మించాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో కులవృత్తుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అత్మ గౌరవ భవనాలు నిర్మించుకున్నామని అన్నారు. రానున్న రోజుల్లో కూడా రజక సోదరుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు శంకర్, సాయిబాబా, సత్యనారాయణ, వెంకటేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాండింగ్ కమిటీలో 16 అంశాలకు ఆమోదం



**మొదటి పేజీ తరువాయి :** 22.75% వరకు) పెంచిన డియర్నెస్ అలవెన్స్ ఉత్తర్వులను స్టాండింగ్కమిటీ సమాచారం.5. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వు ననుసరించి పెన్షనర్లకు ప్రాథమిక పెన్షన్లో 01.01.2022 నుండిపెంచిన డిఏ ఉత్తర్వులను (20.02% నుండి 22.75% వరకు) స్టాండింగ్కమిటీ కి సమాచారం.6. తెలంగాణ ప్రభుత్వం .. నం. 133 తేదీ. 02.10.2023, ద్వారా ఉద్యోగుల ప్రాథమిక వేతనంలో 01.10.2023 నుండి 5% ఐ.ఆర్ మంజూరు చేస్తూ జారీచేసిన ఉత్తర్వులను స్టాండింగ్ కమిటీ సమాచారం.7. బేగంపేట్ కోసం బేగంపేట్ రైల్వే స్టేషన్ వద్దమరమ్మత్తులు, పునరుద్దరణ పనులకు రూ.20.00 కోట్ల అంచనామొత్తానికి పరిపాలనా అనుమతికి, కమిటీ ఆమోదం.8. సికింద్రాబాద్ రామ కిష్టాపురం రైల్వే స్టేషన్ వద్ద పురం పునరుద్ధరణ చర్యలకు రూ. 6.00 కోట్ల అంచనామొత్తానికి పరిపాలనా అనుమతికి, కమిటీ ఆమోదం.9. నగర్ , చుట్టుపక్కల (ప్యాకేజీ-) నాలుగు జంక్షన్లలో మల్టీలెవల్ ఫ్లైఓవర్/గ్రేడ్ సెపరేటర్ నిర్మాణానికిరివైజ్డ్ అంచనా వ్యయం (అసలు మొత్తం 448.00 కోట్ల కు అదనంగా రూ.67.00కోట్లు) మొత్తం రూ 550 కోట్ల కు పరిపాలన అనుమతికి కమిటీ ఆమోదం.10. యూసుఫ్గూడ, వెంగళ్రావు నగర్ డివిజన్లలో యూసుఫ్గూడబస్తీ జంక్షన్ అభివృఎద్ధికి అంచనా రూ.4.90 కోట్లకు పరిపాలనా అనుమతికి, ఇ-టెండర్లు పిలవడానికి అనుమతికి కమిటీ ఆమోదం.11. శేరిలింగంపల్లిపల్లి సర్కిల్19 రహ్మత్ నగర్ డివిజన్, రహ్మత్ నగర్ విగ్రహం జంక్షన్ అభివృఎద్ధి అంచనా మొత్తం రూ.5.17కోట్లకు పరిపాలనా అనుమతి,ఇ-టెండర్లనుపిలవడానికి కమిటీ ఆమోదం.

12. చీఫ్ ఎగ్జామినర్అకౌంట్స్ ద్వారా ఫిబ్రవరి, 2024మాస ఆదాయ, వ్యయ నివేదికను సమర్పించారు.13. కే బి హెచ్ బి కాలనీ, వార్డునెం.114, మూసాపేట్ సర్కిల్ లో మెస్సర్స్ లూలూ ఇంటర్నేనాల్ షాపింగ్ మాల్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్వంత నిధులతో ఇప్పటికే ఉన్న రహదారి వెడల్పు పెంచుటకుకమిటీ ఆమోదం.14. శేర్లింగంపల్లి జోన్ చందానగర్ పీజేఆర్స్టేడియం, చార్మినార్ జోన్,మొగల్ పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్ (2) ప్లే గ్రౌండ్లలో ఉచిత శిక్షణకు సి ఎస్ ఆర్ కింద పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ ఫౌండేషన్ కు (12)నెలల కు ఒప్పందం చేసుకొనుటకు కమిషనర్ కు అనుమతినిస్తూ కమిటీ ఆమోదం.

★టేబుల్ ఐటమ్స్ 15. బాలాజీ నగర్ నుండి బి యస్ ఎన్ ఎల్ ఓపెన్ ల్యాండ్ వరకు 599 లక్షల అంచనా వ్యయం తో చేపట్టే ( బాక్స్ డ్రైన్)వరద నీటి కాలవ నిర్మాణానికి కమిటీ ఆమోదం. 16. బంజారా హిల్స్ లో వైకుంఠ మహా ప్రస్థానం స్మశాన వాటిక సి యస్ అర్ పద్దతిలో మూడు సంవత్సరాల పాటు నిర్వహణ చేయుటకు మెసర్స్ ఫెనిక్స్ ఫౌండేషన్ సంస్థతో ఒప్పందం చేసుకొనుటకు అనుమతి ఇస్తూ కమిటీ ఆమోదం. సమావేశంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, ఫాహద్ బిన్ అబ్దుల్ సమద్ బిన్ అబ్దత్, మహమ్మద్ఖాదిర్, పొడవు అర్చన, మహమ్మద్ నసీర్ఉద్దీన్, గౌస్ ఉద్దీన్ మహమ్మద్, ఉప్పలపతిశ్రీకాంత్, సబీహా బేగం, ఆవుల రవీందర్రెడ్డి, చింతల విజయ శాంతి, కంది శైలజపాల్గొనగా, కమిషనర్రోనాల్డ్ రోస్, ఈవిడిఎం ప్రకాష్ రెడ్డి, అడిషనల్కమిషనర్లు స్నేహ శబరీష్, శ్రీవాత్సవ, ఈ.ఎన్.సి జియా ఉద్దీన్,సి.ఈ లు దేవానంద్, కిషన్, అడిషనల్ కమిషనర్లు గీతా మాధురి, చంద్రకాంత్ రెడ్డి,జయరాజ్ కెన్నెడీ, డాక్టర్ సునంద ,జోనల్ కమిషనర్లు అభిలాషఅభినవ్,స్నేహ శబరిష రవికిరణ్, వెంకన్న, ముకుందరెడ్డి, సిసిపిరాజేంద్ర ప్రసాద్ నాయక్, అకౌంట్స్ ఎగ్జామినర్ వెంకటేశ్వరరెడ్డి, ఎంటమాలజీ డా.రాంబాబు,సి.ఎం.హెచ్.ఓ డా.పద్మజ, కార్యదర్శి దశరథ్, తదితరులుపాల్గొన్నారు.

# చెరువుల సంస్కరణే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :**

చేయించామని అన్నారు. నేడు ఆ పనులు దాదాపు పూర్తి కావచ్చునని, ఇవి అందుబాటులోకి వస్తే చెరువులోకి, నాలాల్లోకి మురుగునీరు చేరదన్నారు. వాటి వ్యర్థాన్ని శుద్ధి చేసి మంచి నీటిని మాత్రమే విడుదల చేసేందుకు వీటి నిర్మాణం చేపట్టామని దీనివల్ల దోమలు నుంచి రక్షణ, పర్యావరణ పరిరక్షణ హితమే ధ్యేయంగా ప్రజలు ఆరోగ్యానికి మేలు కలుగుతుందని అన్నారు. అలాగే వీటి నిర్మాణం విషయంలో ఏదైనా సాంకేతిక ఇబ్బందులు, నిధులు కొరత ఉన్న ఎడల తమ దృఎష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫతేనగర్ లోని ఎస్.టి.పి ప్లాంట్ వెళ్లే రోడ్ మార్గం విస్తీర్ణం పెంచాలని సూచించారు. అలాగే కాముని చెరువు వద్ద స్థల సేకరణ కొరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాలు విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అఖండ మెజారిటీతో తనను గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ఏ సమస్య వచ్చినా ఉదయం 6 గంటల నుంచి తన కార్యాలయంలో అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలు తన దృఎష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృఎషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా ఎమ్మెల్సీ స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 15వ తేదిన ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పర్యవేక్షించిన మహ్మద్ షబ్బీర్ అలీ



సిటీబ్యూరో,మేజర్న్యూస్: ఎల్బీనగర్ స్టేడియంలో ఈనెల 15వ తేదిన రాష్ట్ర ప్రభుత్వం తరపున నిర్వహించే ఇఫ్తార్ విందు ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ సందర్శించి, ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింల పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం ఈనెల 15వ తేదిన ఏల్బీ స్టేడియంలో నిర్వహించే ఇఫ్తార్ విందును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని,ఈ ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డి,రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు,ఏమ్మెల్యేలు, ఏమ్మెల్సీలు,ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. రంజాన్ తొలి శుక్రవారం రోజైన ఈనెల 15వ తేదిన సాయంత్రం సి.ఎం. ఏ.రేవంత్రెడ్డి పాల్గొని ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందును వస్తున్నందున, తగిన ఏర్పాట్లను శరవేగంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇఫ్తార్ విందులో ముస్లీం సోదరులు నమాజ్ చేసేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను సూచించారు. ఇఫ్తార్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలుకూడ అందుబాటులో ఉండేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్స్,ఇతర మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని, రంజాన్ మాసం సందర్భంగా ముస్లీంలకు ఏలాంటి అసౌకర్యం,ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్కుమార్ యాదవ్,సి.ఎం. కార్యదర్శి షానవాజ్ ఖాసీం,ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్,బల్దియా కమీషనర్ రోనాల్డ్ రోస్,సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమీషనర్ హనుమంతరావు, నగర అదనపు పోలీస్ కమీషనర్ విక్రమ్సింగ్ మాన్,మైనార్టీ సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్, కాంతి వేస్లీ,రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ,ఉర్దు అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, హజ్ కమిటీ చైర్మన్ ఆఫ్జల్,క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్: ఆసిఫ్నగర్ మండలంకు చెందిన లబ్దిదారులకు కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్మోహియుద్దీన్, దారుస్సలామ్లో లబ్దిదారులకు ప్రత్యేకంగా షాదీముబారక్,కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ నేతలు, మండలం తరపున కిరణ్,వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యాదవ-కురుమ కార్పొరేషన్కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపడంపట్ల హర్షం వ్యక్తంచేసిన టివైఓపిఏ




సిటీబ్యూరో,మేజర్న్యూస్: తెలంగాణ రాష్ట్ర యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ప్రత్యేకంగా ఆమోదం తెలిపినందుకుగాను బుధవారం తెలంగాణ యాదవ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యబోయిన కృష్ణా యాదవ్,ప్రధాన కార్యదర్శి చోళ ఓంప్రకాష్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,యాదవ-కురుమ కుటుంబ సభ్యుల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్రెడ్డికి,డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క,రాష్ట్ర బి.సి. మంత్రి పొన్నం ప్రభాకర్,ఏమ్మెల్యే బీర్లా ఐలయ్య యాదవ్,వజ్రేష్ యాదవ్,రాజ్యసభ సభ్యులు ఏం. అనిల్కుమార్ యాదవ్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు చెప్పారు.

## సత్కారం



త్యా గ రాయ గానసభ లో అవధాని డాక్టర్.పాలపర్తి శ్యామలా నంద ప్రసాదు కు రాయపలు వంశీ జాతీయ సాహితీ జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు.జొన్న విత్తుల రామ లింగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.వంశీ ఇంటర్ నేషనల్ ఈ కార్య క్రమం నిర్వహించారు.-ముషీరాబాద్ మేజర్ న్యూస్

# జనగణనలో కుల గణన చేపట్టకుంటే పార్లమెంటు సమావేశాలు బహిష్కరిస్తాం

- బీసీ న్యాయ యాత్రలో బీసీ నేతల హెచ్చరికలు ● బీసీ భవన్ నుండి బషీర్‌బాగ్ అమ్మవారి టెంపుల్ వరకు సాగిన యాత్ర
- బీసీ నేతలకు అడుగడుగునా నీరాజనాలు ● ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జన గణనలో కుల గణన చేపట్టాలని, పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50% రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో బీసీ న్యాయ యాత్ర చేపట్టారు. బుధవారం బీసీ యువజన సంఘం అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ యాత్ర విద్యానగర్ లోని బీసీ భవన్ నుండి బషీర్బాగ్లోని అమ్మవారి టెంపుల్ వరకు కొనసాగింది. యాత్రకు దారి పొడవునా బీసీలు నీరాజనం పలికారు. డోలు చప్పుళ్ళతో రోడ్లన్నీ మోగాయి. బీసీ నినాదాలతో దారి పొడవునా యాత్ర హోరెత్తింది. ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బషీర్బాగులో బిసి లను ఉద్దేశించి మాట్లాడారు. జనగణనలో కులగనన చేయడానికి కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి అన్ని రాజకీయ పార్టీలు వచ్చే పార్లమెంట్ సమావేశంలో ఐక్యమత్యంతో ఒక్కటవ్వాలని విజ్ఞప్తి చేశారు. రైల్వే ,ఎల్ఐసి, బిహెచ్ఇఎల్ ,బీడీఎల్, బ్యాంకింగ్, రక్షణ సంస్థలు తదితరాలను ప్రైవేటు పరం చేయడాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. వీటి సాధనకై పార్లమెంటులో 34 రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి పెంచడానికి జూలై నెలలో జరిగే సమావేశాలను బహిష్కరించేందుకు సిద్ధమవ్వాలని అన్నారు. జనాభా ప్రకారం బిసి కులాల కార్పొరేషన్లకు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జాతీయ బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హోదా , కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్స్, పూర్తి రియంబర్స్మెంట్ ఫీజులు కేంద్ర బడ్జెట్లో కేటాయించాలన్నారు. బడ్జెట్లో బీసీల కోసం రూ. 2 లక్షల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలన్నారు. ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో పార్లమెంట్లో బీసీ బిల్లు పెడతామని ప్రకటించే పార్టీకే బీసీలు మద్దతు ఇస్తారని పేర్కొన్నారు. గత 76 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించకుండా అన్యాయం చేస్తున్నాయని అన్నారు. దేశ ప్రధానిగా బిసి వర్గానికి చెందిన నరేంద్ర మోడీ ఉన్నా 75 కోట్ల మంది బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. రాజకీయ రంగంలో బీసీల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని కేంద్రం ఇటీవల సేకరించిన గణాంకాల ద్వారా తెలిసిందన్నారు. కేంద్ర మంత్రివర్గం ,రాష్ట్ర మంత్రివర్గం ,లోక్సభ, రాజ్యసభ, అసెంబ్లీ, కౌన్సిల్లో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని ఆవేదన చెందారు. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బీసీల జనాభా ప్రకారం 27 శాతం నుంచి 56 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా బీసీల రక్షణ కొరకు కూడా బీసీ యాక్ట్ తీసుకురావాలని చెప్పారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల నియామకాల లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లను అమలు చేయాలని వెల్లడించారు. కేంద్రంలో బీసీలకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ లను సాచు రేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలని అన్నారు. కేంద్రంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ డిమాండ్లను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చకుంటే రానున్న రోజుల్లో జాతీయస్థాయి ఉద్యమాన్ని చేపడుతామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలా వెంకటేష్, వేముల రామకృష్ణ ,సుధాకర్, నందగోపాల్, ప్రవీణ్ ముదిరాజ్, బాల ఈశ్వర్, రాందేవ్ మోడీ, కరుణశ్రీ, ఉదయనేత ,చంద్రశేఖర్ గౌడ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# మధురానగర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

## -హాజరైన ఎమ్మెల్యే మాగంటి



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ లో కాలనీ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాలనీ సామాజిక భవనం (శ్రీ సాగిరామకృష్ణం రాజు కమ్యూనిటీ హాలు)లో జరిగిన ఈ వేడుకలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన మహిళలకు బహుమతులను అందజేశారు. వేడుకల్లో స్థానిక కార్పొరేటర్ దేదీప్యరావు, ప్రముఖ సినీనటి గాయత్రీ భార్గవి, కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు కోడే సాంబశివరావు, సమితి నేతలు, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జోనల్ కార్యాలయం దుర్వాసన వెదజల్లుతోంది

## పట్టించుకోని హెల్త్ ఆఫీసర్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోన్ కార్యాలయం గ్రౌండ్ ఫ్లోర్లో దుర్గంధం వెదజల్లుతోంది. సికింద్రాబాద్ ఎమ్మెల్యే నియోజకవర్గం నుంచి ప్రజాపాలన అభయహస్తం కోసం వచ్చే ప్రజలు జీహెచ్ఎంసీ ఇన్వార్డ్ సెక్షన్ కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల నుంచి దుర్వాసన వెదజల్లుతున్నారు. దుర్వాసన వస్తోందని ప్రజలు ప్రశ్నించగా, వ్యాఖ్యానించడానికి ఆరోగ్య అధికారులు ఎవరూ అందుబాటులో లేరు. మరియు ఆరోగ్య విభాగంలో ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఆశ్చర్యపోయారు. కాబట్టి ప్రతి ఫ్లోర్లో జోనల్ కమీషనర్ ఫ్లోర్ టాయిలెట్స్తో సమానంగా ప్రజలకు టాయిలెట్లను నిర్వహించాలని సికింద్రాబాద్ జోనల్ కమీషనర్కి పబ్లిక్ ప్రశ్న.

# ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : కోలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం త్వరితగతిన చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా డ్రైనేజీ విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా స్థానికులు సమస్యను తెలిపిన వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాచుపల్లి మండలం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డివిజన్ 20 కాకతీయ నగర్ లో గత నాలుగైదు సంవత్సరంల నుండి ఓపెన్ డ్రైనేజీ ప్రవహించడం వల్ల ప్రజలకు దుర్గంధమైన, భరించలేని వాసన దానికి తోడు దోమల, ఈగల బెడద ఎక్కువై ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. దుర్వాసనతో రోగాల బారిన పడుతున్నారు. స్థానికుల ద్వారా ఈ విషయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి తెలుసుకొని ఆ కాలనీలో పలు సమస్యల పైన గత వారం రోజుల క్రితం పాదయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ గా ప్రవహిస్తున్న డ్రైనేజీ బహిరంగ ప్రదేశంలో వదిలేయడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులని తెలుసుకొని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ని కలిసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని రాతపూర్వకముగా వినతి పత్రం అందజేయడం జరిగింది. కమిషనర్ వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు రామచంద్రనాయక్, జగ్జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల విష్ణు, మార్తమ్మ, వెంకటస్వామి, అడ్వకేట్ మల్లికార్జున్, కిరణ్ కుమార్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సుందర్ రామానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 13) : మండల పరిదిలోని చంద్ర దన గ్రామంలో ఈ నెల 26న మహా నీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ పండుగను పురస్కరించుకొని బుదవా రంగ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద కరప త్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర రాష్ట్ర అధ్యాక్షులు జి సుధాకర్, బీఎస్పీ నాయకులు కానుగ జంగయ్య, మాజీ సర్పంచ్ బక్కి కుమార్, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, కటికల శేఖర్ యాదవ్, గొడిగె వెంకటయ్య, ఎమ్మార్పీస్ మండల నాయకులు పోతుగంటి కృష్ణ, కుమార్, కిరణ్ పులే, రాజు, మీసాల మధు, బంగరిగల్ల ప్రవీణ్ కుమార్, ముసిలి కుమార్, మైసగల్ల అనిల్, మంద గణేష్, యాదగిరి రెడ్డి, యాదగిరి, ముసిలి మల్లేష్, దశరథ్, మనో హర్, అఖిల్, భరత్, తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT WARANGAL**
CC.NO. 43 OF 2023
TO CC.NO 50 OF 2023
Between : -
1)Siddaboina Sanjeeva (CC.No 43) 2) Vasam Ashok (CC.No 44) 3) Punam Saraiah (CC.No 45) 4)Vasam Arun @ Arun Babu (CC.No 46) 5)Kunja Ramesh (CC.No 47) 6)Vasam Ramesh (CC.No 48) 7)Vasam Anil (CC.No 49) 8)Kayam Venkanna(CC.No 50) ...Complainants
And
1.Abhinethri Fertilizers, Pesticides & Seeds, 2.UK Agri Seeds(India) Pvt.,Ltd. ...Opposite Parties
TO,
UK Agri Seeds(India) Pvt.,Ltd., Rep.by it's Authorized Signatory, Flat No.1004, 10th Floor, Babu Khan Estate, Basheerbagh, Hyderabad-500001-Telangana State
Please take notice that the above complaint is filed against you for crop loss and investment and the above complaint stands posted to 28-03-2024 for your appearance. You are hereby directed to appear before the above said Hon'ble Consumer Commission either in person or through an Advocate duly instructed on 28-03-2024 at 10.30 A.M failing which the matter will be decided according to law
// BY ORDER OF THE CONSUMER COMMISSION//
**P. PRADEEP,** ADVOCATE
HNO. 1-8-477 BALASAMUDRAM, HANUMAKONDA
CELL NO. 7981727599

# పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను పంపాలి-హేమంత్ కేశవ్ పాటిల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రానున్న పార్లమెంట్ ఏన్నికలను నిర్వహించేందుకుగాను పకడ్బందిగా అన్ని చర్యలు తీసుకోవాలని,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వివరాలను పంపాలని జిల్లా అదనపు కలెక్టరు హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఏన్నికల నిర్వహణకు సంబంధించి సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ.లు,పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన నార్త్ జోన్ డి.సి.పి. రోహిణి ప్రియదర్శినితోకల్సి అసెంబ్లీ నియోజకవర్గాలవారిగా ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను కచ్చితంగా సందర్శించి,తగిన సమాచారం పంపించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఆర్.ఓ.లు, ఏ.ఆర్.ఓ.లు,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీ ఖాయం

● కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తాం ● ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్





మాదాపూర్,మేజర్ న్యూస్ : రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమెట్ లో జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృఎద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు..పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృఎద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృఎద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించడం ఖాయమని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి సేవ చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,శేరిలింగంపల్లి కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,మహిపల్ యాదవ్,టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ గా శ్రీ.నల్ల సంజీవ రెడ్డి గారు,వైస్ చైర్మన్ బి.కృఎష్ణ ముదురాజ్,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వి.వీరేందర్ గౌడ్,నాగేశ్వరరావు,ఏకే బలరాజ్,డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్,నగేష్ నాయక్,గోపాల్ నాయక్,హున్య నాయక్,మహేష్, అశోక్, మునఫ్ ఖాన్,రహీం, ఖాజా,విల్సన్, మనికప్ప,డేవిడ్,సాజిద్,ఇస్మాయిల్, ప్రసాద్, అంజద్, నందు,గణేష్, రషీద్, హామీద ,హనీఫ్, ముష్రాఫ్,ముక్త్రరాంబాబు,ప్రేమ కుమార్, నరేష్,మహిళ అధ్యక్షురాలు సారా ఖాన్,శశిరేఖ,శ్రీజ రెడ్డి,సితమ్మ, ప్రమీల, పర్వీన్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఆల్వాల్ మేజర్ న్యూస్ ఆల్వాల్ :అల్వాల్ పట్టణ పరిధిలోని కానాజిగూ డలో గల మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ వ్యవస్థాప కులు, కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్య నారాయణ శాస్త్రి ఆధ్వ ర్యంలో 32 ఔషధీకృఎత ద్రవ్యాలతో విశేష అభిషే కాలు, మోదకములు, మల్లె తామెర పువ్వులతో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ...ఈ రోజు పూజలో పాల్గొన్న వారికి ఆరోగ్యం, దైవాన్ గ్రహం, ఆయు: ఆ రోగ్య, ఐశ్వర్య అభివృఎద్ధి, కీర్తి ప్రతిష్టలు, వ్యాపార బుద్ధి కలుగుతాయని తెలిపారు. ఆలయ అభివృఎద్ధికి భక్తుల తోడ్పాటు అవసరమని, ఎవరైనా విరాళాలు ఇవ్వాలనుకుంటే ఆలయ కార్యాల యంలో తనను సంప్రదిం చాలని ఆయన భక్తులను కోరారు. మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర చిలకలగూడ చౌర స్తాలో, అలాగే బసవ తారక రామ క్యాన్సర్ హాస్పి టల్ దగ్గర అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. అన్నార్తులు ఈ అవకాశాన్ని ఉపయో గించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

# మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు

## తెలంగాణా ప్రభుత్వానికి కృతజ్ఞతలు : తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘాలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: గత ప్రభుత్వం తమ కు కార్పొరేషన్ ఎర్పాటు చేస్తామని హమినిచ్చి మరచి పోయిందని , రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ మున్నూరు కావు కులస్తుల ఆకాంక్షను గుర్తించి మున్నూరుకావు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం పట్ల మున్నూరు కావు రాష్ట్ర సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు మున్నూరు కావు సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, అసెంబ్లీ ఎన్నికల ముందు మున్నూరు కావు కార్పొరేషన్ గురించి అసెంబ్లీలో మాట్లాడిన దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, మున్నూరు కావు ముద్దుబిడ్డ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కార్పొరేషన్ కోసం కృఎషి చేశారని, దేవదాయ శాఖ మంత్రి కొండా మురళి సురేఖ కి, శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్కకి కాంగ్రెస్ పార్టీ 64 మంది ఎమ్మెల్యేలకు ఒక సిపిఐ ఎమ్మెల్యే కి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కావు కులస్తులందరి తరువున కృఎతజ్ఞతలు తెలిపారు. త్వరలో 33 జిల్లాల్లో ఉన్న మున్నూరు కావు జిల్లా అధ్యక్షులు, ప్రజలతో హైదరాబాద్ నడిబొడ్డున ప్రభుత్వానికి భారీ అభినందన సభ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకావు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్,తెలంగాణ రాష్ట్ర మున్నూరుకావు డెవలప్మెంట్ ఫోరం నుండి ఎడ్ల రవికుమార్ పటేల్,రాష్ట్ర మున్నూరుకావు యువత నుండి బండి సంజీవ్ పటేల్, మున్నూరుకావు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నా అభ్యర్థిత్వాన్ని ఆమోదించండి

## గవర్నర్ తమిళిసైకి సుంకర నరేష్ విజ్ఞప్తి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఎమ్మెల్సీగా రాజ్యాంగబద్ధంగా తను చేసిన సమాజ సేవను గుర్తిస్తూ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా తన అభ్యర్థిత్వాన్ని ఆమోదించాలని సుంకర నరేష్ గవర్నర్ తమిళిసైకి విజ్ఞప్తి చేశారు. అయన బుధవారం గవర్నర్ కార్యాలయం లో వినతి పత్రం అందచేశారు . వివరాల్లోకెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ నియామకాన్ని తిరస్కరించిన వెంటనే తేది 26. 09. 2023 నాడు ఆర్టికల్ 171 (5) ప్రకారం సుంకర నరేష్ సమాజానికి చేసిన సేవను గుర్తిస్తూ అతనిని ఎమ్మెల్సీగా నియమించాలని హెచ్ .కే ఎస్ అధ్యక్షులు ఆకుల వెంకట రమణ మూర్తి గవర్నర్ ని కోరారు . కానీ ఈ విజ్ఞప్తిపై ఎటువంటి చర్యలు చేపట్టకుండా , మరోవైపు కొత్త ప్రభుత్వం గవర్నర్ కోటాలో కోదండరాం, అమేర్ అలీఖాన్ పేర్లను ప్రతిపాదించగా గవర్నర్ ఆమోదించడాన్ని హై కోర్ట్ రాజ్యాంగ ఉల్లంఘనగా పరిగణిస్తూ సదరు నియామకాల్ని రద్దు చేసిన విషయమే విదితమే కావున సదరు హై కోర్ట్ తీర్పు ప్రకారం రాజ్యాంగ బద్ధంగా సదరు స్థానానికి అన్ని అర్హతలు వున్నా వ్యక్తిగా నన్ను పరిగణించాలని ఇది సమాజం కోసం నిస్వార్థంగా పనిచేసే తనలాంటి ఎంతోమంది యువతకి స్ఫూర్తిగా ఉంటుందని నరేష్ విజ్ఞప్తి చేసారు . గవర్నర్ ఎటువంటి నిర్ణయం తీసుకోకపోతే హై కోర్ట్ ని ఆశ్రయించి న్యాయం పోరాటం చేస్తానన్నారు

# 59వ సారి రక్తదానం చేసిన పుట్టా రామకృష్ణ



హైదరాబాద్, మేజర్ న్యూస్; నిరంతరం రక్తదానం పై అవగాహన కలిగించే సోషల్ వర్కర్ పుట్టా రామకృఎష్ణ మరోసారి బైపాస్ సర్జరీ రోగికి బుధవారం రక్తదానం చేశారు. ప్రసాద్ రావు అనే రోగి అనారోగ్యం తో బంజారాహిల్స్ లో స్టార్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. వైద్యులు రోగికి బైపాస్ సర్జరీ చెయ్యాలని సూచించి రక్తం ఎక్కించాలని పేషెంట్ కుటుంబసభ్యులకు చెప్పడం తో రక్తం కోసం పలువురి సూచన మేరకు పుట్టా రామకృఎష్ణ ని రోగి కుటుం బస భ్యులు సంప్రదించగా. అందుబాటులో ఉన్న రామకృఎష్ణ వెంటనే స్టార్ హాస్పి టల్ కి వెళ్లి రోగి బంధువులను కలిసి రక్తదానం చేశారు. రోగి కి రక్తం అవసర మని సుమారు 300 మంది కి రోగి బంధువులు ఫోన్ చేసినట్టు సమాచారం. అవ కాశం ఉన్నంతలో ప్రతీ ఒక్కరూ రక్తదానం చెయ్యాలని రామకృష్ణ సూచించారు.

# నారాయణగూడలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ లో ఆహిల్య ఉమెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు విజేత టవర్స్ లో ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పూనమ్ కౌర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో మహిళలకు వివిధ రకాల పోటీలు, ఫ్యాషన్ డిజైనింగ్ లో మెలుకువలు, పాటలు, ఆటలతో సందడిగా నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భారీగా మహిళలు చేరుకొని మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు సమాజంలో మహిళల స్థానంపై వివరించారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలకు అన్ని రంగాలలో సగం వాటా రావాలని డిమాండ్ చేశారు. మహిళల రక్షణ కొరకు ప్రభుత్వాలు అనేక చట్టాలు తేవాల్సిన అవసరం ఉందని, చట్టాలను పటిష్టంగా అమలు పరచాలని కోరారు. డాక్టర్ పూనమ్ కోర్ మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ స్థాపించిన నాలుగు సంవత్సరాలలో మహిళల కొరకు ఆధ్యాత్మిక, పారిశ్రామిక, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించామని వివరించారు. పేద పిల్లలకు ఫీజులు, పుస్తకాలు, బట్టలను ప్రతి సంవత్సరం అందజేస్తామని వెల్లడించారు. అనేకమంది దాతల సహాయంతో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నడిపిస్తున్నందుకు సంతోషంగా ఉందని వెల్లడించారు.

# సెమీకండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి : సెమీకండక్టర్ పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, 2030 నాటికి మార్కెట్ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లకు పెరగనుందని సినాప్సిస్ సీనియర్ డైరక్టర్ , సెట్ లీడర్ నరేంద్ర కొర్లిపారా చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని జీ-ఎలక్ట్రా, ది ఇన్ స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) విద్యార్థి విభాగం సంయుక్తంగా 'భారత - సాంకేతిక దశాబ్దం(' - ') అనే అంశంపై బుధవారం నిర్వహించిన ఒక రోజు చర్చాగోష్ఠిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గీతమ్ లోని ఈఈసీఈ,మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాల సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన సెమీకండక్టర్.ఎకోసిస్టమ్,సాఫ్ట్ వేర్, చిప్స్ ద్వారా నడపబడుతోంది' అనే అంశంపై ప్రసంగించారు. రానున్న దశాబ్ద కాలంలో అన్ని ఎలక్ట్రానిక్స్ సిస్టమ్ మార్కెట్ కలిసి సుమారు 5 నుంచి 10 ట్రిలియన్ డాలర్లు ఉండొచ్చని నరేంద్ర అంచనా నేశారు. ప్రతిదీ డిజిటల్ ఎనేబుల్ చేయబడిందని, మనం తాకే, అనుభూతి చెందే, ఉపయోగించే ప్రతి ఎలక్ట్రానిక్ వస్తువూ సెమీకండక్టర్ పరిశ్రమపై ఆధారపడి ఉన్నాయన్నారు. పరిశ్రమకు అవసరమైన ప్రతిభ గల విద్యార్థులను ఉత్పత్తి చేయడంలో విద్యా సంస్థల ప్రాముఖ్యతను ఆయన ఎత్తిచూపారు. వర్ధమాన ఇంజనీర్లు ఈసీఈ, ట్రిబుల్ ఈ, మెకానికల్ వంటి కోర్ ఇంజనీరింగ్ పై దృష్టి సారించాలని, నుంచి భావ ప్రకటనా నైపుణ్యాలను అలవరచుకోవాలని హితబోధ చేశారు. సభాధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి మాట్లాడుతూ, సెమీకండక్టర్ పరిశ్రమపై మనదేశం లక్షల కోట్లను వెచ్చిస్తోందని,చిప్ తయారీ, రూపకల్పన కోసం దేశాన్ని గ్లోబల్ హబ్ గా మార్చే మిషన్ లో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని అంతా వీక్షించడంతో పాటు ఏఎండీ సీనియర్ సిలికాన్ డిజైన్ ఇంజనీర్ ఆయుష్ శర్మతో ముఖాముఖి కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. బెంగళూరులోని పైటెక్

## గీతం చర్చాగోష్ఠిలో ముఖ్య అతిథి నరేంద్ర కొర్లెపారా





ఎంబెడెడ్ బ్రూఎందంతో ఆన్లైన్ ముఖాముఖిలో 'ఎంటెడెడ్ డిజైన్ సర్వీసెస్ అనుభవాలు', పరిశ్రమకు యువ ఇంజనీర్ల ఆవశ్యకతపై చర్చించారు. తొలుత, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి సెమినార్ లక్ష్యాన్ని వివరించగా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.శ్రీనివాస్ వందన సమర్పణతో ఈ చర్చాగోష్ఠి కార్యక్రమం ముగిసింది.

## పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం :చిక్కా దేవదాసు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పద్మశాలీల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు పై హర్షం వ్యక్తం చేశారు చిక్కా దేవదాసు (జాతీయ అధ్యక్షులు చేనేత వర్గాల చైతన్య వేదిక ) .ఇప్పటి వరకు ఉన్న కార్పొరేషన్లు కేవలం చేనేత ఆధారంగా ఉన్న పద్మశాలి మరియు చేనేత కుటుం బాలకు మాత్రంమే అందుబాటులో ఉండేవి.పద్మశాలి జనాభాలో అత్యధిక శాతం వృత్తి వెలుపల ఉన్నారు వారి సంక్షేమం అభివృద్ధి కోసం పలు చర్యలు తీసుకోవాలని గత ప్రభుత్వాలను అభ్యర్థిస్తూ వచ్చిన కానీ నెరవేరలేదు ఈ రాష్ట్ర ప్రభుత్వం వృత్తి వెలుపల ఉన్న పద్మశాలీయుల ఆర్థిక సామాజిక అభివృద్ధి కొరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అని చిక్కా దేవదాసు అన్నారు ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసా గా పనిచేస్తుందనె విశ్వాసాన్ని చిక్కా దేవదాసు వ్యక్తం చేశారు పద్మశాలి కార్పొరేషన్ పద్మశాలి కుల బంధువులకు మరియు ప్రభుత్వానికి అనుసంధానం గా పనిచేస్తూ పద్మశాలి సమాజం లో అత్యంత వెనుకబడిన వారికి వెన్ను దన్నుగా నిర్వహించాలని కోరుతూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు మాజీ విప్ అనిల్ కుమార్ కు చిక్కా ధన్య వాదాలు తెలిపారు.

## నగరంలో ఆర్‌సీ ట్రెండ్ సెట్టర్స్ ఫ్యాషన్ స్టోర్‌ను ప్రారంభించిన యంగ్ హీరో ఆకాష్ పూరి



జబ్లీహిల్స్,మేజర్ న్యూస్: యంగ్ హీరో ఆకాష్ పూరి బ్రాండ్ అంబాసిడర్ ఉన్న ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్లాత్ బ్రాండింగ్ ఫ్యాషన్ స్టోర్ ను ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ వ్యవస్థాపకులు రమేష్, రోమన్ తో కలిసి ఆకాష్ పూరి ప్రారంభించారు. ఈ స్టోర్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ క్రేజీ మెన్స్ క్లాత్ బ్రాండింగ్ గా పేరు తో అందుబాటులో ఉన్నాయి. ఈ క్లాతింగ్ కు బ్రాండ్ అంబాసిడర్ గా పనిచేయడం హ్యాపీగా ఉంది అని ఆకాష్ పూరి అన్నారు ఫ్యాషన్ రంగంలో హైదరాబాద్ ముందుంది ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ స్టోర్ ఫ్యాషన్ ప్రియులను ఎంతో ఆకట్టుకుటాయి. యూత్ ను ట్రెండ్ సెట్టర్స్ చెసేవిధంగా ఇక్కడ డిజైన్లు ఉన్నాయి అని తెలిపారు.ఆకాష్ పూరి - నేను ఈ బ్రాండింగ్ కు ప్రచారకర్తగా చేయడం కరెక్టేనా అని ఆలోచించాను. ఎందుకంటే నేను చాలా క్యాజువల్ డ్రెస్ లో బయటకు వెళ్తుంటాను. వీళ్లు అనేక రకాల మెన్స్ వేర్ బ్రాండ్స్ నాకు చూపించారు. అయితే క్లోతింగ్ రంగంలో వీళ్ల ప్లానింగ్, లక్ష్యం గురించి తెలుసుకున్న తర్వాత ఆర్ సీ ట్రెండ్ సెట్టర్స్ కు బ్రాండ్ అంబాసిడర్ గా కావడం హ్యాపీగా ఉంది.

## రాహుల్ జోడో యాత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : దేశ రక్షణ కొరకు సంవత్సర కాలంగా కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రను కొనసాగిస్తున్నారని నేషనల్ ఓబీసీ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రామకృష్ణ అన్నారు. ఈ యాత్ర వివిధ రాష్ట్రాల గుండా సాగిన నేపథ్యంలో రాహుల్ గాంధీ జోడో యాత్ర - భారత దేశం పై దాని ప్రభావం అనే శీర్షిక తో ఉభయ తెలుగు రాష్ట్రాల ఉన్నత పాఠశాల విద్యార్థుల కు వ్యాస రచన పోటీలు నిర్వహిస్తున్నామనీ ఆళ్ళ రామకృష్ణ ఒక ప్రకటన లో తెలిపారు.ఈ వ్యాసాలు 2000 పదాలు మించకుండా ( తెలుగు లేక ఇంగ్లీషు భాషల్లో ) 9966944233 నెంబర్ కు వాట్సప్లో కాని , తెలిపిన చిరునామాకు గాని ఈనెల మార్చి 31 లోపు పంపాలని విజ్ఞప్తి చేశారు.ఆళ్ల రామకృష్ణ ,విల్లా నెంబర్ 42 ,సైబర్ మెడోస్ సొసైటీ ,కొండాపూర్ హైదరాబాద్ 84. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి: లక్ష రుపాయలు, రెండవ బహుమతి : 75 వేలుమూడోవ బహుమతి: 50 వేలు అందజేయనున్నామని చెప్పారు. అంతేకాకుండా 10 ప్రోత్సాహక బహుమతులు రూ. 10 వేల చొప్పున ఉభయ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల సమక్షం లో ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ బహుమతులను ఏప్రిల్ 7న ఆదివారం ఉదయం 10 గంటలకు రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అందజేస్తామని ఆళ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.

## బిజేపీ జెండా పండగ కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ బిజేపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గం షాబాద్ మండలం, బోడం పహాడ్ గ్రామంలో బిజేపీ జెండా ఆవిష్కరణ చేసి, జెండా పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. మన గ్రామాల్లో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులు మొత్తం చేసింది మోడీ ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించినాయి అని అన్నారు, మరోసారి మనం అందరం కమలం గుర్తుకు ఓటు వేసి ఎక్కువ ఎంపి సీట్లను మోడీకి బహుమతిగా ఇవ్వగలిగితే మన దేశంతో పాటు ప్రతి గ్రామం పూర్తి స్తాయిలో అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు రాజ్ కుమార్, రాఘువేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్, శ్రీధర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, నాయకులు రాము, కూతురు మహేందర్, మనేయ్య, రవీందర్ రెడ్డి, రవి గౌడ్, బర్క మహేందర్, హరి కృష్ణ, రాకేష్, సందీప్, నరేందర్, సురేష్ గౌడ్, ఇతర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమెన్ ఎక్స్‌లలన్సీ అవార్డులు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః మెగాసిటీ నవ కళావేదిక ,మదర్ ఫౌండేషన్(వ్యవస్థాపక అధ్యక్షులు అంకెనపల్లి మల్లికార్జునరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు-రాఘువ, సాయినాథ్, ఆర్.సాయికుమార్) సంయుక్త ఆధ్వర్యంలో ఉమెన్ ఎక్స్‌లెన్సీ అవార్డులను ప్రదానం చేసారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ పురస్కారాలను ప్రదానం చేసారు ముఖ్యఅతిథిగా తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు,,దైవజ్ఞశర్మ అతిథులుగా హాజరయ్యారు. వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన సుమారు 30మంది మహిళలకు అవార్డులను ప్రదానం చేసారు.

## సీల్‌వెల్ ప్రాజ్ఞిక మీడియా ఎక్స్‌లెన్సీ అవార్డులు ప్రదానం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రాజ్ఞిక ఫౌండేషన్ /ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ వ్యవసాథపక అధ్యక్షులు గాయకుడు ప్రవీణ్, ప్రధానకార్యదర్శి పారిజాత /సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎండీ బండారు సుబ్బారావు సంయుక్త ఆధ్వర్యంలో సీల్‌వెల్ ప్రాజ్ఞిక మీడియా ఎక్స్‌లెన్సీ అవార్డ్సును 15మంది జర్నలి స్టులకు ప్రదానం చేసారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఛైర్మెన్ కే.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అవా ర్డులను ప్రదానం చేసారు.దైవజ్ఞశర్మ, టి.వెంకటేశ్‌రెడ్డి,మోహన్,పురుషోత్తంగౌడ్ అతిథులుగా హాజ రయ్యారు. సుజాత, దే వాన్షి, లక్ష్మణ్,శ్రీనివాస్,సింహ,సురేశ్,విఠల్,కిషోర్ సిద్ధు,మనోరమ, విరాట్, వెంకట్‌లతో పాటు గాయకుడు ప్రవీణ్ ఆలపించిన సినీగీతాలు-సీల్‌వెల్ స్వరాంజలి22 - అలరిం చాయి.కే.శ్రీదేవికి శ్రావ్య గాంధర్వ వర్షిణి, బాణాల జయరాజ్‌కు విజ్ఞానశాస్త్రప్రవీణ బిరుదులను ప్రదానం చేసారు.పీఎంకే గాంధీ వ్యాఖ్యానం అందించారు

# అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం

## పురవీధుల్లో వైభవోపేతంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : హస్తినాపురం డివిజన్ అనుపమ నగర్ కాలనీలో నీ శ్రీశ్రీశ్రీ శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి సహిత గణపతి ,సూర్య ,అంబిక భవాని ,శంకర స్వామి వార్ల ఆలయంలో చతుర్థ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటిరోజు సోమవారం శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపించారు. రెండవ రోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం వేద పండితుల మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా జరిపించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం ఉ 8గం లకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకము, అమ్మవారికి అభిషేకము, చండీహోమము మండప పూజలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమైనాయి. శ్రీ దేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణము, శాంతి మండప పూజలు, నీరాజన, మంత్ర పుష్పాదులు, చతుర్వేద స్వస్తి, తీర్ధ ప్రసాద వితరణ తో పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని కనుల పండువగా వీక్షించారు. 13బుధవారం ఉ8-00 గంలకు 108 కలశాలతో శ్రీ దేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారికి అభిషేకము, మహా సుదర్శన సహిత లక్ష్మీ నారాయణ మూలమంత్ర సహిత నారాయణ శ్రీ సూక్త భూసూక్త హోమములు, మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనము, పండిత సత్కారము మండప పూజలుసా 5.00 గంటలకు ఉత్సవమూర్తుల ఊరేగింపు అంగరంగ వైభవముగా అశేష భక్త జనావళి మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకమండలి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కాలనీ వాసులు విష్ణువర్ధన్ రెడ్డి రవీందర్ కుమార్ సుధాకర్ రెడ్డి కొండల్ శేఖర్ రెడ్డి హనుమప్రసాద్ వెంకట్ రెడ్డి తదితరులు.

# కింగ్ కోటి జిల్లా ఆసుపత్రిని వేధిస్తున్న మురుగు సమస్య



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి మొద్దు నిద్ర కారణంగా కింగ్ కోటి జిల్లా ప్రజాసుపత్రి మురుగు సమస్యతో సతమతమవుతుంది. పరిశుభ్రంగా ఉండాల్సిన ఆసుపత్రి పరిసరాలు మురుగునీరుతో నిండిపోతుంది. రెండు డివిజన్ల సరిహద్దుల్లో ఆసుపత్రి ఉండడంతో, నిర్లక్ష్యానికి గురవుతున్నట్లు పలువురు తెలిపారు. ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజేందర్నాథ్ జిహెచ్ఎంసి అధికారులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని తెలిసింది. సివరేజ్ అధికారులు రావడం, తాత్కాలిక చర్యలు చేపట్టడం తిరిగి యధా పరిస్థితి నెలకొనడం గత కొన్ని నెలలుగా జరుగుతుంది. వానాకాలంలో పొంగాల్సిన డ్రైనేజ్ మండే ఎండల్లో పొంగిపొర్లడం రోగులను సైతం విస్తూగొలువుతుంది. నగరంలో పేరు ఉన్న ఆసుపత్రి కావడంతో ప్రతిరోజు రోగులు 200 - 3000 మంది వస్తుంటారు. అందులో వృాఎద్ధులు ,పిల్ల తల్లులు, వికలాంగులు, గర్భిణీ మహిళలు ఉంటుంటారు. వీరంతా ఆసుపత్రిలోకి వెళ్లాలంటే విషమ పరీక్షల మురుగు నీటి సమస్య నిలిచింది. జిహెచ్ఎంసి అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే శాశ్వత పరిష్కారం చూపిస్తే బాగుంటుందని పలువురు తెలిపారు.

# 50% తగ్గింపుతో సింఘానియా'స్ వార్షికోత్సవ విక్రయ వేడుకలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రీమియం చీరల బ్రాండ్ అయిన సింఘానియా'స్ రెండవ వార్షికోర్షిత్సవం అత్యంత ఉత్సాహంతో మొదలయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిగ్ బాస్ తెలుగు నుంచి నటి రతిక విచ్చేశారు.కంజీవరం, బనారసీ, పైతాని, చందేరి, బాందని, వేంకటగిరి, గద్వాల్, కలంకారీ, కానికాశ్మీ రి, పటాన్-పటోలా, ఇక్కత్,ఓరగంజా, డిజైనర్ చీరలతో పాటు ఫాబ్రిక్స్, లెహేంగస్, దుప్పట్టాలు, రెడీ మేడ్ బ్లౌజులు, కట్ పీసెస్, మరియు మరెన్నో చేతికళలతో చేయబడిన దుస్తులు సగం ధరలకే వినియోగదారుల కు అందుబాటు ధరల్లో అందించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భారతీయ సాంప్రదాయాలకు హస్తకళల స్త కు నిలువెత్తు రూపం అయిన తమ చీరలు వినియోగదారులను ఎంతగానో ఆకట్టు కుంటాయని వారు తెలిపారు. తాము జరువుకుంటున్న రెండవ వార్షికోర్షిత్సవ పండుగలలో మాకు తోడుగానిలిచి అద్భుతమైన స్పం దన ఇచ్చిన ప్రతిఒక్కరికి సింఘానియా'స్ తరవున ధన్యవాదాలు, అని ఎం.డి . శైలేష్ సింఘానియా తెలిపారు.



# విద్యార్థులకు చేయూత



శ్రీ సాయి చంద్ర ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించారు. మాదారి తిరుపతి ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్. వీ.కృాఎష్ణా రావుముఖ్య అతిథిగా హాజరయ్యారు. **ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# మల్కాజ్‌గిరి టౌన్ ప్లానింగ్‌లో మహమ్మద్.... లీలలు

**● అక్రమ నిర్మాణం చూసుకో అందినంత దోచుకో ● సర్కిల్ మొత్తానికి ఒకే ఒక చైన్ మెన్ ● మూడు పువ్వులు ఆరు కాయలుగా జేబులు నింపుకుంటున్న వైనం ● డిప్యూటీ సిటీ ప్లానర్ కనుసైగల్లో అక్రమ సంపాదన ● డిప్యూటీ సిటీ ప్లానర్ ఇంట్లోకి, కార్యాలయంలోకి ఫర్నిచర్... కారు సర్వీసింగ్ కూడా మహమ్మద్‌దే బాధ్యత ● డిప్యూటీ సిటీ ప్లానర్‌కి ఎలాంటి లోటు రానీయకుండా అన్ని తానై చూసుకుంటున్న ఒకే ఒక్కడు... మహమ్మద్**






మల్కాజిగిరి,మేజర్ న్యూస్: మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ లో అవినీతి తిమింగలం పెద్ద సీట్లో కూర్చొని... చైన్ మెన్ తో చక్రం తిప్పుతున్న ఘనత డిప్యూటీ ప్లానర్ శ్రీనివాసుడిది. మల్కాజ్గిరి టౌన్ ప్లానింగ్ లో ఏకచక్రాధిపతిగా అక్రమ నిర్మాణాలకు అండగా అన్ని తానై నిలుస్తూ డిప్యూటీ సిటీ ప్లానర్ ను పువ్వుల్లో పెట్టి చూసుకుంటూ... సాయంత్రం కాగానే మామూలను అందజేస్తూ బహు జాగ్రత్తగా ముందుకు సాగుతున్న వైనం చైన్ మెన్ మొహమ్మద్ ది. డిప్యూటీ సిటీ ప్లానర్ ఇంట్లోకి కార్యాలయంలోకి ఫర్నిచర్... కారు సర్వీసింగ్ కూడా మహమ్మద్ దే బాధ్యత. ★... మల్కాజ్గిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్లకు ఒకే ఒక్కడు చైన్ మెన్ గా ఉన్న మహమ్మద్ డిప్యూటీ సిటీ ప్లానర్ కు ఆర్థికంగా ఎలాంటి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దొరికినంత దోచుకో అన్న చందంగా అక్రమ నిర్మాణాల వద్ద భారీ మొత్తంలో లంచాలకు పాల్పడు తూ ప్రజలను భయ బ్రాం తులకు గురి చేస్తున్న ఘనత ఈ మహమ్మద్ కే సొంతం.

**ఆఫీస్ వేళలతో మొహమ్మద్ కు సంబంధం లేదు....** అక్రమ నిర్మాణం ఫిర్యాదు అందుకే చైన్ మెన్ మొహమ్మద్ కు ఆఫీసు వేళలతో సంబంధం లేదు. ఉదయం ఏడు గంటల తర్వాత నుండి సాయంత్రం ఏడు గంటల వరకు ఏ సమయమైనా ఆయనదే. ఒకవేళ అక్రమ నిర్మాణం వద్ద తనకు రావలసిన మామూలు వచ్చి ఉంటే ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన బిజీగా ఉండడం ఆయన నైజం. ప్రధాన రహదారులపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా కూడా ఆమ్యామ్యాలకు పాల్పడి తనకు రావలసిన మామూలను తీసుకొని తమకేమీ పట్టనట్లుగా వివరించడం డీసీపీ శిష్యుడుగా మొహమ్మద్ కే సొంతం.

# పేదలకు ఆర్థిక సహాయం-సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సహకరిస్తోంది -కదిరవన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పేద ప్రజలకు ఆర్థిక సహాయం,వారి ఇతర సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. కదిరవన్ అన్నారు. బుధవారం ఏస్సీ,ఎస్టీ,ఓ.బి.సి. పేదల సంక్షేమంకోసం ప్రవేశపెట్టిన పి.ఎం. సూరజ్ పోర్టల్‌ను నరేంద్ర మోడి వర్చువల్ పద్ధతిన ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ కొత్తపేట్‌లోని సురభి ఏలైట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టరు సామాజీక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖ పునీత్ గార్గ్,వివిధ శాఖల అధికారులతోకల్సి తిలకించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,జిల్లా యంత్రాంగం పేదలకు ఆర్థిక సహాయం,ఇతర సమస్యల పరిష్కారానికి సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.జి.ఎం. కృష్ణన్,యు.బి.ఐ. జనరల్ మేనేజర్ రఘునాథ్‌రెడ్డి, ఎల్.డి.ఎం. జి.ఎం. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సంపంగి గ్రూపు ఛైర్మన్ డాక్టర్ రమేశ్‌కు అరుదైన గౌరవం





హైదరాబాద్,మేజర్ న్యూస్: సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ డాక్టర్ రమేశ్ సంపంగి కి అరుదైన గౌరవం లభించింది. ఘనా దేశానికి చెందిన ప్రతిష్టాత్మక మైల్స్ లీడర్ షిప్ యూనివర్సిటీ తనకు పర్యావరణం,ప్రజాసేవ రంగాల్లో గౌరవ డాక్టరేట్ ను ప్రకటించింది. ఆఫ్రికా దేశమైన ఘనా లోని యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్నాతకోత్సవంలో డాక్టర్ రమేశ్ తన డాక్టరేట్ ను అందుకున్నారు.ఇది నా జీవితంలోనే అత్యున్నత, అరుదైన పురస్కారంగా భావిస్తున్నట్లు డాక్టర్ రమేశ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో దేశాల నుంచి అనేక పురస్కారాలు అందుకున్న ఆయన ఈ డాక్టరేట్ ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నట్లు చెప్పారు. మైల్స్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్న వారిలో మన దేశం నుంచి డాక్టర్ సంపంగి రమేశ్ 26వ వ్యక్తి కావడం విశేషం.ఆయన హైదరాబాద్ కేంద్రంగా రియల్ ఎస్టేట్, ప్రకృ్ఎతి వ్యవసాయం, నిర్మాణం, బయో ఫార్మింగ్ రంగాల్లో సంచలనాలు సృఎష్టిస్తున్న సంపంగి గ్రూప్ ఛైర్మన్.ప్రకృ్ఎతిని అమితంగా ప్రేమించే డాక్టర్ సంపంగి రమేశ్ రియల్ ఎస్టేట్ రంగాల్లో ఒక కొత్త ఒరవడిని సృఎష్టించారు. భారత దేశంలోనే మొట్టమొదటి సారిగా ఖర్జూరా పంటను హైదరాబాద్ లో పండించి విజయం సాధించారు. హైదరాబాద్ శివారు నారాయణ ఖేడ్ లోని 300 ఎకరాల వెంచర్ లో ఆర్గానిక్ ఖర్జూరా పండించి వాటిని అమ్మడం ద్వారా వచ్చిన లాభాల్ని వెంచర్ లో కొనుగోలుచేసిన వారికి అందజేయడం ఆయన ప్రత్యేకత. 1987లో వరంగల్ లో జన్మించిన డాక్టర్ రమేశ్ సంపంగి నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. చదువులో ఎప్పుడూ టాప్ లో ఉండేవాడు.అయితే తన 15వ ఏట తండ్రి చనిపోవడంతో కుటుంబ భారాన్ని తానే మోయాల్సి వచ్చింది..చేతిలో 150 రూపాయలతో వరంగల్ నుంచి హైదరాబాద్ చేరుకున్న రమేశ్ ఈ రోజు ఈ స్థితికి చేరుకోవడానికి పడ్డ కష్టం అనితర సాధ్యం.నిర్మాణాల పర్యవేక్షణ మొదలు బ్యాంకింక్.రియల్ ఎస్టేట్ ఇలా ఎన్నో రంగాల్లో పని చేశారు.రెండు దశాబ్దాల అపార అనుభవం గడించాక లక్ష్మణుడులాంటి తమ్ముడు సురేష్ సంపంగితో కలిసి ఈ సంపంగి గ్రూవును ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి మళ్లీ వెనుతిరిగి చూడలేదు.నాలుగేళ్లలోనే ప్రపంచవ్యాప్తంగా సంపంగి గ్రూవు కార్యాలయాలు ఏర్పాటు చేయగలిగారు.వ్యాపారంలో అద్భుతాలు చేస్తూనే తాను ఎదిగివచ్చిన తీరును మరిచిపోలేదు.. చదువు కోసం నిరుపేద విద్యార్థులకు ఎంతైనా సాయం చేస్తారు..ఉద్యోగుల్ని సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటారు..వారి కష్టసుఖాల్లో తోడూ నీడగా ఉంటారు..చిన్నప్పటి నుంచి వ్యవసాయం అంటేఉన్న ఇష్టం తో ఇలా రియల్ ఎస్టేట్ ను ఆర్గానిక్ వ్యవసాయాన్ని కలిపి కొత్త ఒరవడిని సృఎష్టించారు డాక్టర్ రమేశ్ సంపంగి..ఖర్జూరా అంటేనే సౌదీ అరేబియా.. ప్రపంచం మొత్తానికి సౌదీ నుంచే ఖర్జూరా ఎగుమతి చేస్తారు..కానీ మొదటి సారి ఆర్గానిక్ ఖర్జూరా హైదరాబాద్ లో పండించి దాన్ని సౌదీకి ఎగుమతి చేసిన ఘనత మాత్రం డాక్టర్ సంపంగి రమేశ్ దే.. అందుకే ఆయనకు ఎన్నో పురస్కారాలు వచ్చి వరించాయి.. గోవా ప్రభుత్వం మహాత్మాగాంధీ సేవా పురస్కారాన్ని అందించింది. ఇంటర్నేషనల్ బిజినెస్ ఐకాన్ అవార్డు.కాన్ స్టిట్యూషన్ క్లబ్ నేషనల్ అచీవర్స్ అవార్డు, శ్రీలంక ప్రభుత్వం నుంచి ఇండో శ్రీలంకన్ ఫ్రెండ్షిప్ అవార్డు ఆయనకు వచ్చిన పురస్కారాల్లో కొన్ని మెచ్చు తునకలు మాత్రమే.నిజాయితీ, మానవీయ కోణం లేని సంపాదన తనకు అవసరం లేదు అంటారు డాక్టర్ సంపంగి రమేశ్,అందుకే ఆయనకు ఇలాంటి ఎన్నో పురస్కారాలు,అవార్డులు..రివార్డులు వచ్చి వరిస్తాయి.

# ఒకే వ్యక్తి కిడ్నీలో 418 రాళ్లు..!

**-కిడ్నీ పనితీరు 27% మాత్రమే**

**-మినిమల్లీ ఇన్వేజివ్ శస్త్రచికిత్సతో తొలగింపు,**

**-నగరంలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రి వైద్యుల ఘనత**

**-వేసవిలో తక్కువ ఉప్పు..ఎక్కువ నీళ్లు తీసుకోవాలని సూచన**





హైదరాబాద్, మేజర్ న్యూస్: కేవలం 27% మాత్రమే కిడ్నీ పనితీరు ఉన్న ఓ వ్యక్తి మూత్ర పిండాల్లోంచి నగరంలో యూరాలజీ, నెఫ్రాలజీ సేవలకు ప్రసిద్ధిగాంచిన ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్యూ) వైద్య నిపుణులు ఏకంగా 418 రాళ్లను తొలగించారు. పైపెచ్చు ఇదంతా మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలో చేయడం మరో విశేషం. 60 సంవత్సరాల వయసున్న మహేష్ కిడ్నీలో అసాధారణ సంఖ్యలో రాళ్లు ఉండటంతో కిడ్నీ పనితీరు దారుణంగా దెబ్బతింది. ఆయనకు సంప్రదాయ శస్త్రచికిత్స కంటే మినిమల్లీ ఇన్వేజివ్ పద్ధతిలోనే శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ కె.పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ గోపాల్ ఆర్. టక్, డాక్టర్ దినేష్ ఎం.ల నేతృఎత్వంలోని బృఎందం నిర్ణయించింది. అందుకోసం పెర్క్యుటేనియస్ నెఫ్రోలితోటమీ (పీసీఎన్ఎల్)ను ఎంచుకుంది. ఇందులో భాగంగా ప్రత్యేక పరికరాలతో చిన్న చిన్న రంధ్రాలు పెట్టారు. వాటిద్వారా కిడ్నీలోకి ఒక సూక్ష్మ కెమెరాను, లేజర్ ప్రోబ్లను పంపారు. ఆ కెమెరా చూపించిన దృఎశ్యాలతో కచ్చితంగా రాళ్లన్నింటినీ తొలగించగలిగారు. దీనివల్ల పెద్ద కోత అవసరం లేకపోవడంతో రోగికి నొప్పి అంతగా ఉండకపోవడంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుంది.అసాధారణమైననైపుణ్యాలు ,కచ్చితత్వం అవసరమైన ఈ ప్రొసీజర్కు దాదాపు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. మొత్తం వైద్యబృఎందం ప్రతి ఒక్క రాయినీ తొలగించి రోగికి ఊరట కల్పించింది. అద్భుతమైన ఇమేజింగ్ టెక్నాలజీతో పాటు అత్యాధునిక పరికరాలు ఈ మొత్తం ప్రక్రియలో కీలకపాత్ర పోషించాయి. దీంతో కిడ్నీ అతడి పనితీరు కూడా గణనీయంగా మెరుగుపడింది. ఇలా చిన్న రంధ్రం పెట్టి, దాని ద్వారానే మొత్తం 418 రాళ్లను తొలగించడం వైద్యపరమైన నైపుణ్యానికి ప్రతీక. మహేష్ అంతకుముందు ఎదుర్కొన్న ఇబ్బందులు, ఆ తర్వాత ఏఐఎన్యూ వైద్యబృఎందం చేసిన ప్రయత్నాలతో ఆయనకు కలిగిన ఊరట రోగుల విషయంలో వైద్యులు ఎంత శ్రమమైనా ఓర్చుగలరనడానికి నిదర్శనం. వేసవి కాలం రావడంతో ఈ సీజన్లో కిడ్నీల్లో రాళ్లు ఎక్కువగా ఏర్పడే అవకాశం ఉంటుందని, అందువల్ల వీలైనంత వరకు ఉప్పు తక్కువగా, నీళ్లు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోవాలని ఏఐఎన్యూ వైద్య నిపుణులు సూచించారు.

## బాలగంగాధరయ్య కథల సంపుటి 'బాబా లీలలు'ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ఆర్.కే.ఫౌండేషన్ ఆధ్వర్యంలో రచయిత యం.బాలగంగాధరయ్య రచించిన 'బాబా లీలలు'కథల సంపుటిని సమాజసేవకుడు ,పారిశ్రామిక వేత్త చిల్లారాజశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. యం.ఆర్.చౌదరి, అలీఖాన్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. బహుగ్రంథకర్త, సహృదయుడు, మానవతావాది బాలగంగాధరయ్యఅని ముఖ్యఅతిథి చిల్లారాజశే ఖర్‌రెడ్డి అభినందించారు. డా.అక్కినేని నాగేశ్వరరావు స్మారక పురస్కారాన్ని ఈ సందర్భంగా బాలగంగాధర య్యకు ప్రదానం చేసి ఆత్మీయంగా సత్కరించారు. తెలుగు సాహిత్యంలో వరదలా తన సాహిత్యాని పరుగులు పెట్టిస్తున్న బాలగంగాధరయ్యను వక్తలు అభినందించారు.

## ఏఐడబ్ల్యూఏ అవార్డు అందుకున్న మళ్ళ సావిత్రి



ముషీరాబాద్/రవీంద్రబాద్,మేజర్న్యూస్ : ఇంటర్‌నేషినల్ హ్యూమన్ రైట్స్ ఏఐడబ్ల్యూ 2023- (ఆల్ ఇండియా ఉమెన్ అచీవర్స్ అవార్డు)ఛేంజ్ మార్కెట్ ఇండియా విభాగంలో అవార్డును రాచకొండ పోలీస్ కమిషన్‌రేట్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛీప్ కోఆర్డినేటర్ (ఆర్‌కేఎస్‌సీ) మళ్ళ సావిత్రి కి ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్‌నిషేధం,బ్లడ్‌డోనేసన్స్,ర్యాగింగ్ నిషేధం తదితర సామాజిక చైతన్యకార్యక్రమాలతో రాచకొండ పోలీసు కమిషనరేట్‌తో కలసి పనిచేస్తున్నారు సావిత్రి. సామాజిక మార్పుకు ఈ ప్రోత్సాహకాలు స్ఫూర్తికి నిలుస్తాయని సావిత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శుద్ధమైన నీటితో అనారోగ్య సమస్యలకు చెక్

**- చేవెళ్ల బీజేపీ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**





హైదరాబాద్,మేజర్ న్యూస్: శుద్ధమైన నీటిని తాగడం వల్ల అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో వరల్డ్ కినెక్ట్ కార్పొరేషన్ సీపీడబ్ల్యు ఫౌండేషన్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ వాటర్ ప్యూరిఫికేషన్ సెంటర్ను ఆయన ప్రారంభించి అనంతరం డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.

ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కాచి, చల్లార్చిన నీటిని తాగడం మంచిదన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం మూడు నాలుగు లీటర్ల నీరు తాగడం అవసరమన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సర్పంచ్ ఎస్ సుహాసిని సత్యనారాయణ, ఉప సర్పంచ్ గుడికాడి గోపాల్, కందూరి శ్రీధర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, మల్లారెడ్డి, సార వెంకటేష్, చంద్ర శేఖర్, వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్, శంకరయ్య, ముసిలయ్య, నర్సింలు గౌడ్, ప్రవీణ్, శ్రీధర్ ఇతర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనానికి క్రీడలు దోహదం

**చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు దోహదపడతాయని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తెలిపారు. వికారాబాదులో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంట్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది క్రీడల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. క్రీడలు క్రమశిక్షణను నేర్పుతాయన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంచుతాయని చెప్పారు. సామాజిక నిర్మాణంలో భాగంగా గ్రామాలలో రోడ్లు, లైట్లు వలే ఒక ఆట స్థలం కూడా ఉండాలన్నారు. గోధుమ గడ్డ గ్రామంలో క్రీడలు బాగా ఆడతారన్నారు. ఈ క్రీడలను గ్రామస్తులు ఆసక్తిగా చూస్తారన్నారు. దీంతో ఈ గ్రామం మనదే అన్న భావన అందరిలోనూ కలుగుతుందని తెలిపారు.జేకేఎంఆర్ ఫౌండేషన్ ద్వారా ఏడాదికి మూడు నాలుగు సార్లు క్రీడలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎంపీగా ఉన్నప్పుడు దాదాపు ఐదు వందల టేబుల్ టెన్నిస్ టేబుల్స్ చాలా పాఠశాలలకు ఇచ్చానన్నారు. ఇరవై మూడు యూత్ క్లబ్‌లు ఏర్పాటు చేశానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన ఆసియన్ గేమ్స్‌లో వంద పతకాలు వచ్చాయన్నారు. గతంలో కేవలం ఐదు నుంచి పది పతకాలు మాత్రమే వచ్చేవన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# నాగోల్ అంబర్‌పేట్ ఎస్టీపీ పనులను పరిశీలించిన ఎండి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) : జలమండలి చేపడుతున్న ఎస్టీపీ ప్రాజెక్టులో భాగంగా.. నాగోల్, అంబర్ పేట్ లో నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల్ని ఎండీ సుదర్శన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. మొదటగా నాగోల్ ఎస్టీపీ వెళ్లిన ఆయన.. అక్కడి పనుల గురించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. అందుకోసం తగినంత కార్మికులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అవసరమైతే అదనపు సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. సివిల్ పనులు పూర్తి చేసి.. ఎలక్ట్రో మెకానిక్ యంత్రాల బిగింపు పనుల్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. తర్వాత అంబర్ పేట్ ఎస్టీపీని పరిశీలించి.. వివరాలు అధికారుల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ -1 శ్రీధర్ బాబు, ప్రాజెక్టు డైరెక్టర్ -2 సుదర్శన్, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



# హఫీజ్ పేట్ సాయిరాం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

## ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని సాయిరాం కాలనీ వాసులు బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిశారు. ఎమ్మెల్యే నివాసంలో హఫీజ్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీని కలిసిన కాలనీ వాసులు కాలనిలో నెలకొన్న సమస్యలు, చేపట్టాలసిన అభివృఎద్ధి పనులపై చర్చించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సాయిరాం కాలనీలో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,దశల వారీగా కాలనీని అన్ని రంగాలలో అభివృఎద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృఎషి చేస్తానని, కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ, రోడ్డు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, సాయిరాం కాలనీ అభివృఎద్ధికి శాయశక్తులా కృఎషి చేస్తానని తెలిపారు. త్వరలోనే అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. దశల వారిగా సాయిరాం కాలనీలో అభివృఎద్ధి పనులు చేపట్టి, కాలనీలో ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృఎద్ధికి తన శాయశక్తులా కృఎషి చేస్తున్నానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, కాలనీ వాసులు పాండు ముదిరాజ్, బాబుగౌడ్, వెంకటేష్, జితేందర్, మల్లేష్ గౌడ్ లతో పాటు స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కాప్రా, మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని ఇంద్రనగర్ కాలనీలో సుమారు 32 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి ల తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృఎద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృఎద్ధికి పూర్తీ స్థాయిలో కృఎషి చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృఎద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి, డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రభుదాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం దశల వారీగా చేపట్టి పూర్తీ కాలనీలో చేపడతామని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎన్నో అభివృఎద్ధి కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు వేణుగోపాల్, నాయకులు దుర్గా రెడ్డి, నారం రెడ్డి, ప్రభుల్, విట్టలయ్య గౌడ్, సత్యనారాయణ, పెంటయ్య, కృఎష్ణమూర్తి, మల్లేష్



గౌడ్, గుమ్మడి జంపాల్ రెడ్డి, ఉల్లెమ్ బాలరాజు, రామకృఎష్ణ, చంద్రమౌళి, రాజనర్సు, శివ కుమార్, నర్సింహా, సాయి కుమార్, పూస రమేష్, నవీన్ గౌడ్, కుమార్, శశిరాజు, సంజీవ, శివాజీ, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి , కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చినా తన దృఎష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, ప్రజలు కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానందను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలకు ఆహ్వానించగా, మరికొందరూ అభివృఎద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సానుకూలంగా స్పందించి అభివృఎద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసుకొని నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై కసరత్తు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : 2019 ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రేవంత్ రెడ్డి విజయం సాధించారు. ఇటీవల కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచి, ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. మల్కాజిగిరి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. కొద్దిరోజుల్లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టాలన్న దానిపై కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. కాగా బుధవారం మేడ్చల్ మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని నిర్ణయించాలనే విషయంపై గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఏఐసీసీ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరి, విష్ణు నాథ్, మేడ్చల్, రంగారెడ్డి, సికింద్రాబాద్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, చల్లా నర్సింహా రెడ్డి, అనీల్ కుమార్ యాదవ్, పార్లమెంటు పరిధిలోని కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, మేడ్చల్, మల్కాజ్ గిరి, కంటోన్మెంట్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ లు బండి రమేష్, కొలన్ హన్మంత రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్, మైనంపల్లి హన్మంత రావు, వెన్నెల, పరమేశ్వర రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను కూడా దీపాదాస్ మున్షీ సేకరించారు. ఎల్ బి నగర్ ఇంఛార్జ్, మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కీ గౌడ్ ఫోన్ ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# జవహర్‌నగర్ కార్పోరేషన్ బడ్జెట్ సమావేశం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సమావేశం బుదవారం నిర్వహించారు. డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రూ. 17,84,60 వేల అంచన వ్యయంతో బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ ఎల్ తాజ్ మోహన్‌రెడ్డి, డిఈ మాధవచారి, కార్పోరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, టిపిఎస్ స్రవంతి, జెఏఓ సంగీత మాధురి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఆల్ ఇండియా జిఎస్ఐ ఎస్సీ, ఎస్టీ సదరన్ రీజియన్ త్రైమాసిక సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్: ఆల్ ఇండియా జి.ఎస్.ఐ. ఏస్సీ,ఏస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సదరన రీజియన త్రైమాసిక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏ.డి.జి. హెచ్‌ఓడి సిహెచ వేంకటేశ్వర్‌రావును సంఘం అధ్యక్షులు ఏ. మహేష్, రీజినల్ సెక్రెటరి మధిర సత్యనారాయణలు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ప్రారంభంలో సిహెచ్.వేంకటేశ్వర్‌రావు ప్రత్యేకంగా డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో హార్మోహన మిశ్రా,అనుప్ ఎస్. కాంబ్లే,కె. రాజగోపాల్, ఆదాల మహేష్, మధిర సత్యనారాయణ, కబిరాజ సేఠి, బి. లింగ్యా,బి. శ్రీనివాసరావు,జె. రాజశేఖర్,కిశోర్‌కుమార్, ఎం.చక్రేశ్వర్, ఏ. మేఘరాజ్,బి.కె. అమర్‌నాథ్, ఏ.శివశంకర్, బి. ఆనంద్‌కుమార్, జి.మల్లేష్,సి.కె.రాజా,కె. ముత్మిల్ సెల్వాన్,బి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేద రెడ్ల అభివృద్ధి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు : చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేద రెడ్ల అభివృఎద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని రెడ్డి జాగృఎతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. రెడ్డి కార్పొరేషన్ తో పాటు 14 కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న తెలంగాణ మంత్రిమండలి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వీరికి సహకరించిన ఇతర పార్టీలకు రెడ్డి జాగృఎతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది ఏండ్లుగా అలుపెరుగని పోరాటం, కృఎషి చేసిన ప్రతి రెడ్డి బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేశారు. రెడ్డి పిల్లలు కూడా చాలామంది పేదవారు ఉన్నారని ఇప్పుడు ఈ రెడ్డి కార్పొరేషన్ తో చాలావరకు సహాయపడుతుందని అన్నారు. త్వరితగతిన రెడ్డి కార్పొరేషన్ కు 5000 కోట్లు కేటాయించాలని శ్రీధర్ రెడ్డి కోరారు.

# ప్రపంచ కిడ్నీ దినోత్సవం అందరికీ కిడ్నీ హెల్త్



డా. అర్చన దఫ్తార్దార్,కన్సల్టెంట్
నెఫ్రాలజిస్ట్,హైపర్టెన్షన్ ట్రాన్స్ప్లాంట్ ఫిజిషియన్
రెనోవా హాస్పిటల్స్, కొంపల్లి, హైదరాబాద్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: మన శరీరంలోని మలినాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, శరీరం ఎప్పుడూ పరిశుభ్రంగా, ఆరోగ్యంగా ఉండడానికి దోహదం చేసేవి కిడ్నీలు. ఇవి రోజుకు దాదాపు 2 వందల లీటర్ల రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వాటి పనితీరు ఆధారంగా మిగతా శరీర భాగాలు సమతుల్యం చెంది సమర్థవంతంగా పనిచేసి శరీరానికి రక్షణ కల్పిస్తాయి. ప్రస్తుత కాలంలో అత్యాధునిక వైద్య పద్ధతులు ఎన్ని వచ్చినా ఆందోళన కలిగించే అసంక్రామ్యత దీర్ఘకాల వ్యాధుల జాబితాలో కిడ్నీ సమస్య ఒకటి ప్రపంచవ్యాప్తంగా వేధిస్తోంది. కిడ్నీ వ్యాధులకు అనేక కారణాలు ఉన్నా..ప్రధానంగా జీవన విధానంలో మార్పులు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడటం, హై బీపీ, షుగర్, గాలి, నీటి కాలుష్యం ప్రధానమైనవి. అదేవిధంగా శరీరంలో వేరే అవయవాల పనితీరు దెబ్బతిన్నప్పుడు కూడా ఆ ప్రభావం కిడ్నీ మీద పడి కిడ్నీ వైఫల్యానికి కూడా దారితీస్తుంది. దేశంలో ఏటా రెండు లక్షల మంది కొత్తగా కిడ్నీ వ్యాధుల బారిన పడుతున్నట్లు అంచనా. మన దేశంలో 10 కోట్ల మంది కిడ్నీ బాధితులున్నారని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 850 మిలియన్ల మంది ఈ వ్యాధితో బాధపడుతు న్నట్లు వైద్య ఆరోగ్య గణాంకాలు చెబుతున్నాయి. ఏటా దీర్ఘకాల కిడ్నీ వ్యాధులతో 2.4 మిలియన్ల మంది చనిపోతున్నట్టు అంచనా ప్రతి పదిమంది లో ఒకరు కిడ్నీ వ్యాధిగ్రస్థులుగా ఉన్నారు.

రోజు రోజుకు ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలు (క్రానిక్ కిడ్నీ డిసీజ్) వేధిస్తున్న నేపథ్యంలో 2040 నాటికి ప్రపంచ మరణాలలో 5వ స్థానాన్ని కిడ్నీ సంబంధిత వ్యాధులే ఆక్రమిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య అధ్యయనాలు పేర్కొంటున్నాయి. అధిక ఆదాయ దేశాల్లో ఏటా డయాలసిస్ కిడ్నీ మార్పిడి కై వారి ఆరోగ్య బడ్జెట్లో 2–3 శాతం వినియోగించగా,మొత్తం ఆ దేశాల జనాభా పెడుతున్న ఖర్చు 0.03 శాతం కన్నా తక్కువ ఉంది. ఈ నేపథ్యంలో మధ్యస్థ మరియు తక్కువ ఆదాయం ఉన్న దేశాల్లో కిడ్నీ వైఫల్యానికి గురైనవుడు డయాలసిస్ కిడ్నీ మార్పిడి అవకాశాలు సరైన రీతిలో అందుబాటులో లేక ప్రాణ రక్షణ కరువై మరణానికి దగ్గరవుతున్నార నేది భయాందోళన కలిగించే విషయం. మన దేశంలో ప్రత్యేకించి...ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో స్పష్టమైన కారణమేది లేకుండా కిడ్నీలు దెబ్బతినటమూ చూస్తున్నాం .పర్యావరణంలోని విషతుల్యాలు,భార లోహాల ప్రభావం, ఒంట్లో నీటి శాతం తగ్గటం వంటివి ఇందుకు దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. అలాగే గాలి కాలుష్యం ప్రమాదకరంగా పరిణమిస్తోంది. గాలి కాలుష్యానికి దీర్ఘకాల కిడ్నీ జబ్బుకు సంబంధం ఉంటున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి .అధిక వేడి మూలంగానూ, ముఖ్యంగా తగినంత నీరు తాగకపోతే కిడ్నీలు దెబ్బతినే అవకాశముంది. ఇటీవల సైలెంట్ కిల్లర్ గా కిడ్నీ రోగుల సంఖ్య పెరుగుతున్నందు వల్ల అంతర్జాతీయంగా వైద్య విభాగం అప్రమత్తమై అందరికీ కిడ్నీహెల్త్ పేరిట ప్రజల్లో అవగాహనకు నడుం బిగించింది. పలు నెఫ్రాలజీ సొసైటీలు వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏటా మార్చి రెండో గురువారం వరల్డ్ కిడ్నీ డే గా నిర్వహిస్తున్నారు.వ్యాధి లక్షణాలు: ప్రపంచవ్యాప్తంగా 11 శాతం, మన దేశంలో 16 శాతం ప్రజలు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. కిడ్నీ వైఫల్యం నాలుగు దశల్లో జరుగుతుంది. మొదటి, రెండు దశల్లో ఉన్నప్పుడు రక్తం, మూత్ర పరీక్షలు చేస్తే తప్ప లక్షణాలు కనిపించవు. డయాబెటిస్, రక్తపోటు, అధిక బరువు, గతంలో కిడ్నీలో రాళ్లు వున్నవారు, వారసత్వంగా సమస్య వున్నవారు ముందస్తు పరీక్షలు చేయించుకుంటే వ్యాధిని గుర్తించవచ్చు. మూడో దశలో కాళ్లు వావు, రక్తహీనత, రక్తపోటు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఎక్కువమంది ఈ దశ వచ్చేవరకు సమస్యను గుర్తించలేరు. ఈ దశలో నిర్లక్ష్యం చేసినా, గుర్తించకపోయినా నాలుగో దశలో పరిస్థితి తీవ్రమై కిడ్నీ పనితీరు ఆగిపోయి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి గా మారుతుంది. ఆకలి మందగించడం, ఆయాసం, వాంతులు, ఒంట్లో నీరు చేరడం, అధిక రక్తపోటు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ దశలో డయాలసిస్ చేయాలి లేదా కిడ్నీ మార్చాలి, లేదంటే సమస్య తీవ్రమై రోగి మరణించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కిడ్నీ వ్యాధుల లక్షణాలను తెలుసుకొని నివారణ చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.వ్యాధి నిర్ధారణ: కిడ్నీ వ్యాధి నిర్ధారణ తక్కువ ఖర్చుతో కూడుకున్నది. మూత్ర పరీక్ష, గ్లోమెరులర్ ఫిల్ట్రేషన్ రేట్ (జిఎఫ్ఆర్), రక్త పరీక్ష (సీరం క్రియాటినిన్) ద్వారా కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు. కిడ్నీ వ్యాధుల్లోనూ పలు రకాలు ఉన్నాయి. అన్ని కిడ్నీ వ్యాధులకు డయాలసిస్ అవసరం ఉండదు. రోగులు కూడా ప్రారంభ దశలోనే గుర్తించి నట్లయి తే, ఆహార మార్పులు,మందులు, జీవనశైలి మార్పుల తో వ్యాధిని నివారించవచ్చు. వ్యాధి తీవ్రమైతే డయాలసిస్ అవసరం రావచ్చు. ఈ వ్యాధి జీవక్రియల పై తీవ్ర ప్రభావం చూపుతున్నందున నెఫ్రాలజిస్ట్ సూచనల ప్రకారం ఆహార అలవాట్లను మార్పు చేసుకోవాల్సి ఉంటుంది. **చికిత్స:** మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి మూత్రనాళ ఇన్ఫెక్షన్ లను, మూత్ర వ్యవస్థలో సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలి తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు సరిపడా విశ్రాంతి తీసుకోవాలి మద్యం, ధూమపానం అలవాట్లను మానుకోవాలి మానసిక ఒత్తిడిని దగ్గించుకోవాలి డయాలసిస్: కిడ్నీ పనితీరు పది శాతం కంటే తక్కువకు పడిపోయినప్పుడు రోగికి డయాలసిస్ అవసరం అవుతుంది. హఠాత్తుగా మూత్రం ఆగిపోయినప్పుడు, ఊపిరితిత్తుల్లో నీరు చేరి ఆయాసం అనిపిస్తుంది. శరీరంలో యాసిడ్స్, పొటాషియం పెరిగినప్పుడు కిడ్నీ పనితీరు తో సంబంధం లేకుండా రోగి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. ఒక్కసారి డయాలసిస్ మొదలైతే... జీవితాంతం చేయించుకోవాల్సిన అవసరం ఉండదు. తాత్కాలిక రుగ్మతలైతే... సమస్య పరిష్కారం అయ్యేంత వరకు డయాలసిస్ చేస్తే సరిపోతుంది. కిడ్నీ పనితీరు మెరుగైన తరువాత డయాలసిస్ నిలిపేస్తారు. దీర్ఘకాలిక అనారోగ్య పరిస్థితుల్లో జీవితాంతం చేయాల్సి ఉంటుంది.కిడ్నీ మార్పిడి: కిడ్నీలు పూర్తిగా విఫలమైనప్పుడు ఇతరుల కిడ్నీని మార్పిడి చేయాల్సి ఉంటుంది. ఇది డయాలసిస్ నుంచి విముక్తి కలిగిస్తుంది. మరింత చురుకుగా జీవించటానికి తోడ్పడుతుంది. అయితే కిడ్నీని శరీరం తిరస్కరించకుండా జీవితాంతం రోగనిరోధక శక్తిని అణచి పెట్టె మందులు వాడుకోవాల్సి ఉంటుంది. ప్రపంచ కిడ్నీ దినోత్సవం రోజున, కిడ్నీ వ్యాధి రాకుండా, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు, వ్యాధి గురించి అవగాహన కల్పించేందుకు తలో చేయి కలువుదాం

## ప్రణీతారావుపై పంజాగుట్ట పోలిస్ స్టేషన్‌లో మరో ఫిర్యాదు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల అదుపులో ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావుపై పంజగుట్ట పోలీస్ స్టేషన్లో మరో ఫిర్యాదు అందింది. గత ప్రభుత్వ హయాంలో తనతో పాటు తన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేసి అక్రమ కేసులు బనాయించి తీవ్ర ఇబ్బందులు పాలు చేశాడని వ్యాపారవేత్త శకణాల శ్రీధర్రావు పంజగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుధవారం ఆ ఫిర్యాదు కాపీని శ్రీధర్రావు అడ్వకేట్ అరుణ్ పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదులో పేర్కొన్న ప్రకారం ఓ సంస్థలో ప్రెసిడెంట్గా పని చేస్తున్న ఇ. సాంబశివరావు అనే వ్యక్తి తనతో పాటు వ్యాపారాలు చేస్తానని నమ్మించి గత ప్రభుత్వ హయాంలో తనకు మంత్రులు, పోలీసులు, పోలీసు ఉన్నతాధికారులతో మంచి పరిచయాలు ఉన్నాయని చెప్పి నమ్మించాడని కొన్ని రోజుల తర్వాత తమ మధ్య గొడవలు రావడంతో అతన్ని దూరం పెట్టడం జరిగిందని ఈ నేపథ్యంలో తమ ఫోన్లు ట్యాప్ చేసి వ్యాపారాల్లో తలదూర్చడంతో పాటు అక్రమ కేసులు పెట్టించారని ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్రావుతో కలిసి ఫోన్లు ట్యాప్ చేయించి 40కి పైగా కేసులు పెట్టించారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో ప్రణీత్రావుతో పాటు ఐపీఎస్ అధికారి ప్రభాకర్రావుతో పాటు పలువురు ఉన్నట్లు తమకు అనుమానాలు ఉన్నాయని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. తమ సామాజిక వర్గానికి చెందిన అధికారులను సిట్లో నియమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రాజ్యాంగంలోని పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలిగించే విధంగా సదరు వ్యక్తి డీఎస్పీ ప్రణీత్రావుతో కలిసి తమపై కుట్రపూరితమైన చర్యలకు పాల్పడ్డారని ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. పలుమార్లు వారు మీరు ఎవరితో మాట్లాడుతున్నారు, ఏం చేస్తున్నారో ప్రతీ విషయం తమకు తెలుసునని బెదిరించారని అన్నారని అన్నారు.

## చేవెళ్ళ బిజెపి పార్లమెంట్ కోర్ కమిటీ మీటింగ్‌లో పాల్గొన్న చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి



రాజేంద్రనగర్, మార్చి 13, 2024: చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల బిజెపి పార్లమెంట్ కోర్ కమిటీ మీటింగ్ నేడుకోకాపేటలోని కుంకుమ్ కన్వెన్షన్ హాల్లో జరువుకున్నారు. రాబోయే ఎలక్షన్ లో బిజెపి గెలుపే లక్ష్యంగా ఈ కోర్ కమిటీ మీటింగ్ లో ప్రధానంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి;ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి; మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి;వికారాబాద్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ మాధవరెడ్డి; మాజీ ఎమ్మెల్యే రత్నం తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాల నిర్వాహణకు సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్‌ను భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రజాసేవ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా వారు కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ జయంతిని ఏప్రిల్ 14 వ తేదీన నిర్వహించనున్న నేపథ్యంలో ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున కార్పొరేషన్ అధికారులు ఈ మేరకు సహకరించాలని కోరినట్లు తెలిపారు. ఈ మేరకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు తలారి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్, సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు డి.అరుణ్‌కుమార్, తలారి ప్రేమ్‌కుమార్, అంకం గోపాల్, మేడ సుదాకర్ తదితరులు పాల్గొన్నారు.